శుభోదయ డైనమిక్

మంగళవారం 4 ఆగస్టు 2026

## రాఘవాపురం ఎక్స్ రోడ్డు కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్** మోతే ఆగస్టు 3 మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది గ్రామ సర్పంచ్ కోలలింగయ్య గౌడ్ మరియు ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి సమక్షంలో పార్టీ కార్యకర్తల ఆమోదంతో గౌరవ అధ్యక్షులుగా బట్టి పెల్లి నాగ మల్లయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా కారింగులలింగమూర్తి గౌడ్. ఉపాధ్యక్షులుగా బత్తినిరవి గౌడ్. ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బట్టిపల్లి సతీష్ గౌడ్. కోశాధికారిగా బొడ్డుగురవయ్య గౌడ్. ప్రచార కార్యదర్శిగా తాటికొండ సోమిరెడ్డి. కన్మంతారెడ్డి వెంకట్ రెడ్డి. సహాయ కార్యదర్శిగా రాచకొండ సోమయ్య గౌడ్. అర్వపల్లి లింగయ్య గౌడ్. పజ్జూరి చిన్నవెంకన్న. శేష గాని వెంకన్న గౌడ్. గ్రామ సోషల్ మీడియా బట్టి పల్లి సైదులు గౌడ్. వీరందరికీ సన్మానం చేయడం జరిగింది. మీ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుప్రభాకర్ రావుని పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మో ఆగస్టు 3** మోతే మండలం కూడలి గ్రామ కాంగ్రెస్ నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రభాకర్ రావు ను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు యొక్క కార్యక్రమంలో సర్పంచ్ భూక్యమన్సూర్. మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగరబోయినబాలకృష్ణ. గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షు భుక్యవీర. రవి. బాబు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్లలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆనరబుల్ అడ్వైజరీ చైర్మన్ రాచకొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని రూ. 10 వేల విలువైన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించడం ఆనందదాయకమని ఆమె తెలిపారు. నూకల కోటిరెడ్డి, రామయ్య కూడా పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ యూసుఫ్, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యక్షుడు గుండె సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, కొట్టు లక్ష్మీనారాయణ గౌడ్, శావయ్య, గరణి అరుణ, ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, మాతంగి సైదులు, కొనతం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో హుజూర్‌నగర్ నేతల భేటీ



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య తదితరులు పార్టీ రాష్ట్ర నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ కమిటీల ఏర్పాటు వేగవంతం చేయాలని నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో టీడీపీ తరఫున కో-ఆప్షన్ కౌన్సిలర్‌గా ఎన్నికైన పొనుగోటి శోభా తరఫున పొనుగోటి జంగారావును రాష్ట్ర నాయకత్వం సన్మానించింది. అలాగే అకాల మరణం చెందిన పార్టీ కార్యకర్త పాల్వాయి రమేష్ కుటుంబానికి పార్టీ సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు ద్వారా పార్టీ అధిష్ఠానానికి అందజేశారు.

## రైతులను ఇబ్బందులకు గురిచే సిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి...



**శుభోదయ డైనమిక్ న్యూస్** మునగాల ఆగస్ట్ 3రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మొగిలిచర్ల సీతారాములు... మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామంలో ఇటీవల కాలంలో రైతుల వ్యవసాయ మోటర్లు స్టార్టర్లు ట్రాన్స్ఫార్మర్లు ట్రాక్టర్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మొగిలిచర్ల సీతారాములు అధికారులను కోరారు గ్రామంలో వ్యవసాయ రైతులను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు కావాలని వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేసినట్లు వారు ఆరోపించారు గతంలో ఇలాగే రైతులను ఇబ్బందుల పాలు చేశారని ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కారం చూసుకోవాలి తప్ప ఇలా చేయటం ఏమైనా చర్యని వారు అన్నారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి వార్డు మెంబర్లు పావని. రైతులు సైదిరెడ్డి వెంకన్న పురుషోత్తం సరిత. ఇంకా రైతులు పాల్గొన్నారు

## కొరిపెల్లి ఎల్లయ్యను పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్** మోతే ఆగస్టు 3మోతె మండలం రాఘవాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న కొరిపెల్లి ఎల్లయ్యని పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి యొక్క కార్యక్రమంలో రాఘవపురం సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి. రాఘవపురం ఎక్స్ రోడ్ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొర్ర రాము లు నాయక్ ని పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్** మోతే ఆగస్టు 3 మోతే మండలం రాంపురం తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రాములు నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈ దయ గౌడ్. గుండ్ల లక్ష్మారెడ్డి. మామిడి వెంకటేశ్వర్లు. ఎస్సీ సెల్ నాయకులు నల్ల ప్రసాద్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్‌పల్లిలో బోనాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**మేడ్చల్--మల్కాజిగిరి,** ,శుభోదయ డైనమిక్ కూకట్‌పల్లి చిట్టారమ్మ దేవాలయం, మూసాపేట్ పోచమ్మ దేవాలయాల్లో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కూకట్‌పల్లి రామాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, శాంతిభద్రతలతో పాటు ఇతర ముఖ్య ఏర్పాట్లను ఎమ్మెల్యే సమీక్షించారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా అన్ని పూజా కార్యక్రమాలను సజావుగా, క్రమశిక్షణతో నిర్వహించాలని ఆలయ అర్చకులను ఆదేశించారు. భక్తుల సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా పారిశుధ్యాన్ని ఉన్నత ప్రమాణాలతో నిర్వహించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్ల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. బోనాల ఉత్సవాలు ముగిసే వరకు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ ఆలయ చైర్మన్లు సూర్యారావు, హిమగిరిరావు, ఆనందరావు, నాయనేని తులసీరావు, నాగరాజు, ప్రభాకర్, విష్ణు చైతన్య, సంతోష్, మహేష్, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## నల్గొండలో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహనకు విస్తృత ప్రచారం: కలెక్టర్ బి. చంద్రశేఖర్




**నల్గొండ బ్యూరో , శుభోదయ డైనమిక్** జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. టోల్‌ప్లాజాలు, దాబాలు, హోటళ్లు, పరిశ్రమలు, కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాలతో పాటు గ్రామాల్లో కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 12 నుంచి 18 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల నుంచి హెచ్ఐవీ కేసుల వివరాలు సేకరించి ఆగస్టు 7లోగా సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని హోర్డింగులు, డిజిటల్ స్క్రీన్ల ద్వారా కూడా అవగాహన కల్పించాలని, హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ట్రాన్స్‌జెండర్లకు అవసరమైన గుర్తింపు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 5,176 హెచ్ఐవీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, బాధితులకు నిరంతర చికిత్స అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట బ్యూరో** ,శుభోదయ డైనమిక్ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 117 దరఖాస్తులు అందాయి. వీటిలో 59 భూ సమస్యలు, డిడబ్ల్యుఓ--10, డిపిఓ--7, డీఎంఅండ్‌హెచ్ఓ--6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవిగా ఉండగా, పరిష్కారానికి శాఖల వారీగా పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈఓ శిరీషతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కల్లూరు శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఏడుగురు అరెస్ట్.. నగదు, సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం

**నేరేడుచర్ల, శుభోధయ డైనమిక్** కల్లూరు గ్రామ శివారులో అందర్-బాహర్ పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ. 1,500 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై జూద నిరోధక చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**శుభోదయ డైనమిక్ న్యూస్,** కోదాడ మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో రైతుల వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ట్రాక్టర్లను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు మొగిలిచర్ల సీతారాములు అధికారులను కోరారు. రైతులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేసే చర్యలను అరికట్టాలని, గ్రామంలో శాంతిభద్రతల కోసం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, వార్డు సభ్యులు పావని, రైతులు సైదిరెడ్డి, వెంకన్న, పురుషోత్తం, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుక



**మేడ్చల్-మల్కాజ్‌గిరి,** శుభోదయ డైనమిక్ కీసర మండలం నాగారంలోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో విద్యార్థి క్యాబినెట్ ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కీసర ఎస్ఐ కే. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థి ప్రతినిధులకు సాష్‌లు, లీడర్‌షిప్ బ్యాడ్జీలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా మాత్రమే కాకుండా బాధ్యత, సేవాభావంతో కూడినదని విద్యార్థులకు సూచించారు. ఏటీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ శోభా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వం, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావన పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఈ-చాంప్స్ ఆర్అండ్‌డీ ఇన్‌చార్జ్ సర్వాణి రెడ్డి, కోఆర్డినేటర్ దీప్తి, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ రాజ్‌మోహన్, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికైన విద్యార్థి నాయకులను అభినందించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

